యాసంగి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- వీసీ ద్వారా సమీక్షించిన మంత్రులు తుమ్మల, ఉత్తమ్

ఖమ్మం కలెక్టరేట్/ కొత్తగూడెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.

ఉత్తీర్ణతలో ఉత్తమం

- 21వ స్థానంలో ఖమ్మం, 27వ స్థానంలో భద్రాద్రి జిల్లా
- 'పది' ఫలితాల్లో ఐదేళ్ల కంటే మెరుగైన ఫలితాలు

ఖమ్మం/కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించారు. ఖమ్మం జిల్లాలో గడిచిన పదేళ్ల కాలంలో ఎన్నడూ లేని విధంగా (కరోనా సంవత్సరాలు మినహా) అత్యధికంగా పాసయ్యారు. జిల్లాలో మొత్తం 16,391 మంది విద్యార్థులు హాజరుకాగా 15,485 (94.47శాతం) మంది ఉత్తీర్ణత సాధించి 21వ స్థానంలో నిలిచింది. వారిలో 8,408 మంది విద్యార్థులకుగాను 7,858 మంది, 7,983 మంది బాలికలకుగాను 7,627 మంది ఉత్తీర్ణులయ్యారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 91.49 శాతం ఉత్తీర్ణతతో 27వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 26వ ర్యాంకు ఉండగా..ఈ ఏడాది 1.10శాతం ఉత్తీర్ణత పెరిగింది కానీ ర్యాంకుల సాధనలో చతకిలబడింది. జిల్లావ్యాప్తంగా 12,250మంది పరీక్షలకు హాజరవగా.. 11,208 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలురు 5,971 మందికి 5,320(89.10శాతం) మంది, 6279 మంది బాలికలకుగాను 5888(93.77శాతం) ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 299పాఠశాలలగాను 78పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఖమ్మం బీసీ గురుకులాలకు సంబంధించి మొత్తం 1,351 మంది విద్యార్థులకుగాను 1,314 (97.26 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 22 బీసీ గురుకుల పాఠశాలల్లో 10 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా.. మిగిలిన 12 పాఠశాలల్లో 97 శాతం పైగా ఉత్తీర్ణత నమోదైంది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మొత్తం 923 మంది విద్యార్థులకుగాను 900 (97.50 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 12 పాఠశాలలకుగాను నాలుగు పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1,070 కోట్ల ఆర్థికసాయం

- పేదలకు సంక్షేమపథకాలు అందించడమే లక్ష్యం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు వైద్యసాయం నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్‌కింద ఇప్పటి వరకు రూ.1,070 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 71మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు, 35మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతు పేదలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. నాటి పాలకులు వైద్యరంగాన్ని విస్మరించాలని కనీస నిధులు కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ హాయాంలోనే పెద్దఎత్తున రూ.1,070 కోట్లు కేటాయింపులు జరిపిందని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదకుటుంబాలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో పరిమితిని రూ.10లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్, 500కే గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, సన్న ధాన్యానికి రూ.500 బోనస్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఈసందర్భంగా ప్రజలనుంచి మంత్రి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ కరుణశ్రీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన 'భూ భారతి' సదస్సులు

నేలకొండపల్లి, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్17నుంచి ప్రారంభమైన భూ భారతి చట్టంపై అవగాహనా సదస్సులు బుధవారంతో ముగిశాయి. రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లో నాలుగు మండలాలను ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు గ్రామాలుగా ప్రకటించగా, నేలకొండపల్లిని ప్రభుత్వం ఎంపిక చేసింది. 23 రెవెన్యూ గ్రామాలు, 32 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన సదస్సులకు రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. 30వ తేదీ వరకు 2,690 వరకు దరఖాస్తులు రాగా 2,366 సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయి. సాదాబైనామాలకు సంబంధించి 1,015 దరఖాస్తులు వచ్చాయి.



శ్రామిక జనావళి గుండె చప్పుడు 'మేడే'

ఇల్లెందు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ఎనిమిది గంటల పనిదినం కోసం మహోన్నత పోరాటం చేసి ప్రాణాలుపణంగా పెట్టి హక్కులు సాధించుకున్న కార్మికవర్గం గురువారం ప్రపంచ వ్యాప్తంగా మేడే జరుపుకొంటుంది. చికాగోలో కార్మిక యోధులు నెత్తురు చిందించి సాధించిన కార్మిక వర్గ హక్కులు తిరిగి ఒక్కొక్కటిగా హరించుకుపోతున్న పరిణామాలతో మరో పర్యాయం చికాగో కార్మిక యోధుల స్ఫూర్తితో కార్మిక వర్గం పోరుబాటకు దారులేస్తుంది.

పది ఫలితాల్లో న్యూవిజన్ ప్రభంజనం

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాలలో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని పాఠశాల ఛైర్మన్ సీహెచ్‌జీకే. ప్రసాద్ తెలిపారు.


విద్యార్థులతో న్యూ విజన్ యాజమాన్యం

పాఠశాలకు చెందిన ఆర్. భవ్య 589 మార్కులతో రికార్డు నెలకొల్పిందని అన్నారు. 464 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 184 మంది 550 పైగా మార్కులు సాధించారని, 500ల నుంచి 449 మధ్య మార్కులు సాధించిన వారు 215 మంది, మిగిలిన వారంత 400లకు పైగా మార్కులు సాధించారని తెలిపారు. 52 మంది విద్యార్థులు గణితంలో నూరు శాతం మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్.. కార్తీక్, డైరెక్టర్ గోపిచంద్, ప్రిన్సిపాల్ ఎండి. అబాద్ అలీ పాల్గొన్నారు.

న్యూఇరా విద్యార్థుల సత్తా

ఖమ్మం ఖానాపురంహవేలి (ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాలలో నగరంలోని న్యూఇరా పాఠశాల విద్యార్థులు విజయదుంధూబీ మోగించారని పాఠశాల ఛైర్మన్ ఐవి. రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావులు తెలిపారు. పాఠశాలకు చెందిన డి. రుచిత 588, ఎం. వినిత్ 580, బి. హారిక 563, శ్రీవిద్య 562, వంటి అత్యుత్తమ మార్కుల తోపాటు 52 మందికి 500ల పైగా మార్కులు సాధించారని తెలిపారు.అనంతరం విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులతో న్యూఇరా యాజమాన్యం

హార్వెస్ట్ ఉన్నత శ్రేణి ఫలితాలు

ఖమ్మం ఖానాపురంహవేలి (ఆంధ్రజ్యోతి): నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు పదిలో ఉన్నత శ్రేణి ఫలితాలు సాధించారని విద్యా సంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్‌కె. మాహిజూహ 569, జి. జోత్స్న 565, జి. సుభాష్ చంద్ర 564, కె. జస్విత 561, డి. వేదర్ష 558, ఎ. మౌక్తిక 557, జె. సంపత్ కుమార్ 557, వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. 59 మందికి 500ల మార్కుల పైగా సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.


హార్వెస్ట్ విద్యార్థులతో యాజమాన్యం

శ్రీచైతన్య జయకేతనం

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాలలో నగరంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యా సంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. పాఠశాలకు చెందిన ముత్యాల. అఖిలేష్ 592, శ్రీ మనోగ్న 586, వర్ష ప్రసూన 585, నక్కా. విశాల్ 584, జిల్లెల. శ్రీవిద్య 583, సాయి అంజనీ 583, ఏమేష్‌చంద్ర 582, వర్షిని 582, నాగశారణ్య, యాశశ్విని, 582, అక్షయ, అక్షర, లక్ష్మీ తానుజ 581, బాలత్రిలోక్య , శెరిన, అక్షయ 580 మార్కులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విక్టరీ సింబల్‌తో శ్రీచైతన్య యాజమాన్యం

రెజొనెన్స్ శ్రీనగర్‌కాలనీ విజయకేతనం

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30(అంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాలలో నగరంలోని రెజొనెన్స్ శ్రీనగర్‌కాలనీ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీదర్‌రావు, కృష్ణవేణిలు తెలిపారు. పాఠశాలకు చెందిన యండి. సుమయ ఫిర్ధోస్ 578, డి. రుష్విణి 577, బి. ప్రతిబ 575, కె. గాయత్రి తన్విష 574, యస్‌కె. అష్రఫ్ 573, డి. శ్రీవల్లి 573, సిహెచ్. హసిని 572 కె. ప్రణవ్ 571 వంటి మార్కులు తోపాటు 15 మంది 550కి పైగా మార్కులు, 28 మందికి 540కి పైగా, 40 మందికి 500లకు పైగా మార్కులు సాధించారని తెలిపారు.అనంతరం విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులతో డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి

సర్వజ్ఞ ప్రభంజనం

ఖమ్మం ఖానాపురంహవేలి (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాలలో ఖమ్మంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి. నాగేంద్రకుమార్, నీలిమ తెలిపారు. పాఠశాలకు చెందిన ఆర్. వేదనందన 588, బి. తరుణ్ 580, జి. మేధాశ్రీ 569, వై. అనితర 566, పి. స్నిగ్ధ 562, డి. శుభాంగి 561, వంటటి మార్కులతోపాటు నూరు శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ, నిరంతర పర్యవేక్షణ, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో బోధన చేయటంతోనే ఈ ఫలితాలు సాధించామని అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

విన్‌ఫీల్డ్ విద్యార్థుల విజయభేరి

ఖమ్మం ఖానాపురంహవేలి (ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాలలో నగరంలోని విన్‌ఫీల్డ్ విద్యార్థుల విజయభేరి మోగించారని పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె. కిషోర్‌కుమార్, పోలవరపు. శ్రీకాంత్ తెలిపారు. పాఠశాలకు చెందిన బి. ఉదయ్‌కుమార్ 581, డి. నటాషా 576 వంటి అత్యుత్తమ మార్కులతోపాటు నూర శా తం ఫలితాలు సాధించామని తెలిపారు. 500ల మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 79 మంది, 70శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 138 మంది ఉన్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులతో 'విన్‌ఫీల్డ్' యాజమాన్యం

మధు విద్యాలయం విజయకేతనం

వైరా, (ఆంధ్రజ్యోతి): వైరాలోని మధు విద్యాలయం పదోతరగతి పరీక్షా ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేసింది. ఈ పాఠశాలలో అత్యధికంగా ధనాలకోట వైష్ణవి వర్మ అనే విద్యార్థిని 587మార్కులు సాధించింది. శీలం దీప్తిరెడ్డి 569, ఉప్పర్ల శ్రావ్య 567, గారపాటి నాగమల్లేశ్వరి 564, షేక్.పయాజ్ 561సహా మరో 14మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వైష్ణవి వర్మను యాజమాన్యం అభినందించి కేక్ కట్‌చేసి స్వీటు తినిపించారు. మధు విద్యాసంస్థల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షుడు మల్లెంపాటి ప్రసాద్, కోశాధికారిగా నర్మద, ప్రిన్సిపల్ ఎస్.రాంబాబు, డీవీఆర్.చారి, ఎస్.రాజేంద్రప్రసాద్, కె.సౌజన్య, ఆల్విన్‌బాబు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.


కేక్ కట్ చేస్తున్న 'మధు' యాజమాన్యం

అంకురలో
ప్రపంచస్థాయి ఫెర్టిలిటీ సెంటర్

● ప్రకటించిన డైరెక్టర్ డాక్టర్ రాకేష్

ఖమ్మం, ఎప్రిల్30(ఆంధ్రజ్యోతి): ఖమ్మం అంకుర ఆసుపత్రిలో ప్రపంచస్థాయిలో వైద్య సేవలు అందించేవిధంగా 9ఎం ఫెర్టిలిటీ, చైల్డ్ డవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించినట్లు అంకుర సంస్థల డైరెక్టర్ డాక్టర్ రాకేష్. చల్ల గుల్ల ఓ ప్రకటనలో తెలిపారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణలో పేరుప్రఖ్యాతలు సంపాదించుకున్న అంకుర ఆసుపత్రిలో ఖమ్మం బ్రాంచి నందు అధునా తన సౌకర్యాలతో సెంటర్‌ను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. దేశంలో 15 శాతం జంటలు వంధత్వంతో పోరాడుతున్నారనీ, 27.5 మిలియన్ల మంది గర్భం దాల్చడంతో సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు రికార్డులు చెబతున్నాయన్నారు. తెలంగాణలో సైతం ఈ తరహా సమస్యలు అత్యధికంగా ఉత్పన్నమవుతున్న తరుణంలో సంతానోత్పత్తి సంరక్షణతో పాటుగా పిల్లల అభివృద్ధికి అవసరమైన వైద్యసేవల అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే హైదరాబాద్, పూణే, భువనేశ్వర్‌లలోని అంకుర ఆసుపత్రులలో 9ఎం ఫెర్టిలిటీ సెంటర్లను ప్రారంభించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామనీ, ప్రస్తుతం ఖమ్మంలో కూడా ఆ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మంలోని అంకుర అసుపత్రిలో ఫెర్టిలిటీ, చైల్డ్ డవలప్‌మెంట్ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.


డాక్టర్ రాకేష్

భక్తి ప్రపత్తులతో రామయ్యకు చందనగోష్టి

భద్రాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం రాత్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి చందనగోష్టి భక్తిప్రపత్తులతో నిర్వహించారు. గత నెల ఆరో తేదీన శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీరామపునర్వసు దీక్షను శ్రీరామ దీక్షితులు స్వీకరించారు. ఈ క్రమంలో శనివారం శ్రీరామ పునర్వసు దీక్ష నిర్వహించనుండగా ఆదివారం పట్టాభిషేకం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో శ్రీరామ పునర్వసు దీక్ష నిర్వహించే దీక్షితుల కోసం భద్రాద్రి దేవస్థానం ప్రతి ఏటా దేవస్థానం ఆధ్వర్యంలో రామయ్యకు చందన గోష్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా చందనగోష్టి కార్యక్రమను నిర్వహించగా శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శ్రీరామ, లక్ష్మీ అష్టోత్తరంతో అర్చన నిర్వహించారు.

‘పది’ ఫలితాల్లో విద్యార్థుల సత్తా



100 శాతం ఫలితాలు సాధించిన పెదవాగుప్రాజెక్టు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

- అత్యధిక ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ విద్యార్థులు
- నూరుశాతం ఫలితాలు సాధించిన పలు పాఠశాలలు

అశ్వారావుపేట/ రూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో అశ్వారావుపేట మండల విద్యార్థులు తమ సత్తాను చాటారు. 19 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 530మంది పరీక్షా రాయగా ఒకే ఒక విద్యార్థి ఫెయిల్ అయ్యారు. దీంతో ఉత్తీర్ణతా శాతం 99.80గా నమోదు అయింది. మండల ప్రథమంగా జవహర్ విద్యాలయం విద్యార్థి పాలవలస సాయి సంతోశ్ 580 మార్కులు సాధించి అందరి చేత వభాష్ అనిపించుకున్నాడు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరోసారి సత్తాను చాటుకున్నాయి. అశ్వారావుపేటలోని బాలికల పాఠశాల విద్యార్థి ఎస్‌కే యాస్మిన్ 577 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానంలో నిలిచింది. జవహర్ పాఠశాల విద్యార్థి సాయి సంతోశ్ 580 మార్కులు సాధించి ప్రథముడి నిలిచాడు. సాయిసంతోష్‌ను పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ షైదిలి, ఉపాధ్యాయులు అభినందించారు. అశ్వారావుపేటలోని మూడు గురుకుల పాఠశాలకు చెందిన 146 మంది పరీక్ష రాయగా అందరూ 100శాతం ఫలితాలు వచ్చాయి.

అశ్వాపురంలో 85శాతం

అశ్వాపురం (ఆంధ్రజ్యోతి): పదోతరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 85 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం రెండు వందల మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకాగా 195 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కాగా మండల పరిధిలోని మల్లెలమడుగు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. అశ్వాపురం జడ్పీ హైస్కూల్‌కు చెందిన వి.విశాల్ అనేవిద్యార్థి 556 మార్కులతో మండల ప్రథమస్థానం,మల్లెలమడుగు జడ్పీ హైస్కూల్‌కు చెందిన వై.లోహిత అనేవిద్యార్థిని 549 మార్కులతో మండల ద్వితీయస్థానం సాధించారు.

పది ఫలితాల్లో 86 శాతం ఉతీర్ణత

చంద్రుగొండ, (ఆంధ్రజ్యోతి): పది ఫలితాల్లో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 86 శాతం విద్యార్థులు ఉతీర్ణత సాధించినట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. చంద్రుగొండ, మద్దుకూరు, పోకలగూడెం, రేపల్లేవాడ, కేజీబీవీ, సెయింట్ జోసెఫ్ పాఠశాలలకు చెదిన 241 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 209 మంది ఉతీర్ణత సాధించారు. కాగా చంద్రుగొండ జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన శ్రావ్యశ్రీ 546 మార్కులతో మండలంలో అత్యధిక మార్కులు సాధించింది.

ఆళ్లపల్లి మండలం 100 శాతం పాస్

ఆళ్లపల్లి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి) పదోతరగతి పరిక్షా ఫలితాల్లో ఆళ్లపల్లి మండలం విద్యార్థులు 100 % తమ ప్రతిభను చాటారు. మండలంలో ఆళ్లపల్లి, మర్కోడు జెడ్పీఎస్ఎస్, అనంతోగు బాలికల ఆశ్రమపాఠశాల, మర్కోడు బాలుర ఆశ్రమపాఠశాల, అనంతోగు కస్తూర్బీలోని మొత్తం 123 మంది విద్యార్థులకు 123 మంది పాస్ అయ్యారు. మండలం ఫస్ట్ కేజీబీవీలోని హర్షిత(527) రెండో స్థానంలో ఆళ్లపల్లి జెడ్పీఎస్ఎస్ మౌనిక(513)మార్కులతో ప్రతిభ చాటారు.

దుమ్ముగూడెంలో 98.16 శాతం

దుమ్ముగూడెం ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):దుమ్ముగూడెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పది పరీక్షా ఫలితాల్లో 98.16 శాతం ఉత్తీర్ణత సాధించారు. కెజీబీవీ, కెరేగుబల్లి, కొత్తపల్లి, మంగువాయిబాడవ, గౌరారం, నారాయణరావుపేట, రామచంద్రునిపేట ఆశ్రమపాఠశాలు వందశాతం, ఆర్లగూడెం ఆశ్రమపాఠశాల 98 శాతం, దుమ్ముగూడెం ఉన్నతపాఠశాల 96.66 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీషు మీడియంలో మంగువాయిబాడవ గిరిజన బాలికల ఆశ్రమపాఠశాల విద్యార్థిని పిచంద్రహాసిని 564 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. తెలుగు మీడియం టాపర్‌గా నరసాపురం ఉన్నతపాఠశాల విద్యార్థిని వైశ్రావ్య 526 మార్కులను సాధించింది. ఎంఈఓ సమ్మయ్య, హెచ్ఎంలు, టీచర్లు విద్యార్థులను అభినందించారు.

పది ఫలితాలలో 97శాతం ఉత్తీర్ణత

జూలూరుపాడు, (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాలలో మండలంలో 97శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. జూలూరుపాడు ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.నిశాంత్ 563 మార్కులను సాధించి మండల టాపర్‌గా నిలవగా, ఇదే పాఠశాలకు చెందిన చొప్పకట్ల హరేంద్రనాథ వాగ్దేయ 549 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.

బూర్గంపాడు 84శాతం ఉత్తీర్ణత

బూర్గంపాడు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో బూర్గంపాడు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 84శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో యదుసింహరాజు తెలిపారు. బూర్గంపాడు మండల పరిదిలోని ఏహెచ్ఎస్ ఉప్పుసాక, బూర్గంపాడు మైనారిటి బాలిక పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. సారపాకలోని ప్రగతి పాఠశాలకు చెందిన తూము శ్రేయాన్ అనే విద్యార్థి 591 రాష్ట్రస్థాయి మార్కులు సాధించాడు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాలల యాజమాన్యం, సిబ్బంది అభినందనలు తెలిపారు.

పినపాక 87.22 శాతం

పినపాక, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి వార్షిక ఫలితాల్లో పినపాక మండలం 87.22 శాతం ఉత్తీర్ణత నమోదు చేసింది. ప్రభుత్వ పాఠశాల్లో గత ఏడాది కంటే ఉత్తీర్ణతా శాతం తగ్గింది. గత ఏడాది 97.62 శాతం సాధించగా, ఈ సారి 10 శాతం ఉత్తీర్ణత తగ్గింది.

మండలంలోని ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎల్చిరెడ్డిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శరణ్య 553 మార్కులు సాధించగా, పినపాక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వారా మాధురి 517 మార్కులతో టాపర్‌గా నిలిచింది. 506 మార్కులతో ఏడూళ్లబయ్యారం జడ్పీ పాఠశాల విద్యార్థిని సాధించారు.

పది ఫలితాల్లో ప్రైవేట్ ప్రతిభ

పది ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలు ప్రతిభ చూపాయి. మండలంలోని రాధికా పాఠశాల విద్యార్థులు వి హస్వత్ సాయి గంగాధర్ 576 మార్కులతో మండల టాపర్‌గా, కే యశ్వంత్‌రెడ్డి 573 మార్కులతో మండల సెకండ్, స్థానంలో నిలిచారు. అలాగే ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్లోని ఎక్సలెంట్ భాషా హైస్కూల్ 94.92 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మండలంలో 92 శాతం ఉత్తీర్ణత

మణుగూరుటౌన్, (ఆంధ్రజ్యోతి): మండలంలో పది పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతంపెరిగింది. మండలంలో 92.29శాతం ఉత్తీర్ణతను సాధించారు. జడ్పి హైస్కూల్ నుంచి కే మహేష్ 570 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు.

దమ్మపేటలో 99.7శాతం ఫలితాలు

దమ్మపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాలలో దమ్మపేట మండలంలో 99.7శాతం ఉత్తీర్ణ సాధించినట్లు ఎంఈవో లక్ష్మీ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో 14 ప్రభుత్వపాఠశాలలు,3ప్రైవేటు పాఠశాలల నుండి 746 విద్యార్థులు 10వతరగతి పరీక్షలకు హజరుకాగా వీరిలో 744 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన వాడే మౌనిక ఇంగ్లీష్ మీడియంలో 575 మార్కులు సాధించి మండలంలో అగ్రస్థానంలో నిలిచింది. దమ్మపేట జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన ఎస్ కె నాసియాకు ఇంగీష్‌మీడియంలో 566 మార్కులు సాధించింది. గండుగులపల్లి జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన గుండి సంతోష్ తెలుగుమీడియంలో 564 మార్కులు సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచాడు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈవో లక్ష్మి అభినందించారు.

ఇల్లెందులో 88.5శాతం ఉత్తీర్ణత

ఇల్లెందు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు పట్టణ, మండలంలో 27 ప్రభుత్వ, ఐటీడీఏ, ప్రైవేటు పాఠశాలల నుంచి పదో తరగతి పరీక్షల్లో 88.5శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో వెల్లడించారు. ఇల్లెందు మండల వ్యాప్తంగా 1118 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరుకాగా 989 (88.5శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రైవేటు పాఠశాలల్లో మాంటిస్సోరి ఉన్నత పాఠశాలకు చెందిన పెంటి హృశిత 574 మార్కులతో ప్రథమ స్థానం, నిట్ట లియోనా 572 మార్కులతో ద్వితీయ స్థానం, మార్గదర్శిని ఉన్నత పాఠశాలకు చెందిన ఏ.లక్ష్మి బ్రంద 570 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

76 శాతం ఉత్తీర్ణత

చర్ల, (ఆంధ్రజ్యోతి): చర్ల మండలంలోని మొత్తం 9 ప్రభుత్వ పాఠశాల నుంచి 195 మంది విద్యార్థులు పది పరీక్షలు రాశారు. వీరిలో 148 మంది ఉత్తీర్ణత సాధించారు. చర్ల మండలంలోని సత్యనారాయణపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కె, జానూ 562 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. చర్ల ఎంఈవో పరిటాల రమణ హర్షం వ్యక్తం చేశారు.

100 శాతం ఉత్తీర్ణత సాధించిన గురుదేవ్

చర్లలో ఉన్న గురుదేవ్ విద్యాయలం విద్యార్థులు పది పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 53 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 53 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో చెన్న దేవి భవ్యశ్రీ 557 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. పాఠశాల హెచ్ఎం హెచ్‌జీవీ ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్తమప్రతిభ చూపించి ఉత్తీర్ణత సాధించి సంతోషంగా ఉదన్నారు. ఈ ఏడాది కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాలగా గురుదేవ్ నిలిచింది. పాఠశాల అకడమిక్ కో ఆర్డినేటర్ ఎంవీ సుబ్రమణ్యం, శ్రీనివాస్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

సత్తా చాటిన సర్కారు విద్యార్థులు

గుండాల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిదిలోని ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో కంటే ఈ విద్యాసంవత్సరం పదోతరగతి ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఆశ్రమ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 98.2 శాతం ఉత్తీర్ణత వచ్చింది. గురుకుల పాఠశాలలో చదివిన గుండాల గ్రామానికి చెందిన పాలకుర్తి చరణ్ 530 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో, గుండాల జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన గుంజన్ రాజ్‌పురోహిత్ 527 మార్కులతో ద్వితియ స్థానంలో నిలిచారు. .

శ్రీవిద్యా విద్యాలయం సంచలనం..

కొత్తగూడెం అర్బన్,(ఆంధ్రజ్యోతి): పదో వార్షిక ఫలితాల్లో శ్రీవిద్యా విద్యాలయం విద్యార్థులు సంచలన విజయం సాదించారు. పాఠశాలలో చదువుతున్న 45మంది విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారని పాఠశాల సీఈవో కృష్ణచైతన్య అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ బోధన, క్రమశిక్షణలతో విజయం వరించిందని ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో 581మార్కులతో ప్రథమ స్థానంలో బిందు నిలిచారన్నారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ సుజిత్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

‘పది’ ఫలితాల్లో త్రివేణి ప్రభంజనం



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో త్రివేణి యాజమాన్యం

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో కొత్తగూడేనికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి తమ ప్రతిభను కనబరిచారు. 600లకు గాను 593 మార్కులకు ఆర్. రిషిక సాధించి స్టేట్ 4వ ర్యాంకు సాధించిందని త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ బుధవారం తెలిపారు. అదే విధంగా 580 నుంచి 590 మార్కులు సాధించిన వారిలో 22మంది విద్యార్థులు ఉన్నారని 570పైగా మార్కులను 42మంది విద్యార్థులు సాధించి రాష్ట్రాస్థాయిలోనే త్రివేణి పాఠశాలను అగ్రగామిగా నిలిపి కొత్తగూడెం ఖ్యాతిని పెంచారని పేర్కొన్నారు. పాఠశాల అనుభవం అంకితభావం కలిగిన బోధన సిబ్బంది ఉండటం వల్ల ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. అత్యధిక మార్కులతో ప్రతిభను కనబర్చిన విద్యార్థులను త్రివేణిపాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవి. సురేష్, శ్రీనివాస్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యలు అభినందించారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల విజయకేతనం



విద్యార్థులతో లిటిల్‌ఫ్లవర్ యాజమాన్యం

భద్రాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయఢంకా మోగించారు. మండలంలో అత్యధిక మార్కులు ఈ పాఠవాల విద్యార్థులు సాధించారు. విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్‌బాబు అభినందించారు. చింతం గీతిక 574, తిరువీధిల చంద్రిక 565, ఈర్ల రాజకుమార్ 552 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు ఎండి బషీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ భారతితో రైతుకు శాశ్వత హక్కు

- కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టం ద్వార రైతుకు శాశ్వత హక్కుదారుడుగా గుర్తింపులోకి వస్తుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం మండలంలోని జగన్నాథపురం రైతువేదికలో జరిగిన రైతు అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అనుభవంలో ఉన్న భూముల వివరాలను భూభారతి చట్టంలో పొందుపర్చుకోవాలని తెలిపారు. ప్రతి రెవెన్యూ కార్యాలయంలో భూభారతి చట్టం శిక్షణలో రెవెన్యూ అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ ప్రాంతాల్లోని రైతులు ఈ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో ఉన్న సా దాబైనామాలను తిరిగి ఈ భూభారతి యా ప్‌లో పొందుపర్చుకోవాలని అన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమగ్ర వి వరాలను మొదటి దశగా తహసిల్దార్‌కు అం దచేయాలన్నారు. భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

హక్కుదారుడిగా గుర్తించాలి: కూనంనేని

రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించిన ఆధారాలను పరిగణలోకి తీసుకుని భూభారతి చట్టంలో హక్కుదారుడిగా గుర్తించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గత ప్రభుత్వంలో ధరణి పోర్టల్‌లో జరిగిన తప్పులు పునరావృతం కాకుండ చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అధికారులు పారదర్శకంగా భూభారతి చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తహసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ సుజాత, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట జేఏసీ నిరసన దీక్ష, భారీ ధర్నా

కొత్తగూడెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమకు గుర్తింపు లేకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల శ్రమలు గుర్తించి జీతాలు వెంటనే పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి హెడ్డాఫీస్ వద్ద భారీ నిరసన దీక్షను చేపట్టి అనంతరం హెడ్డాఫీస్ ఎదుట భారీ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికసంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచుతున్నామని శుభవార్త త్వరలోనే చెప్తుమని మోసం చేయకుండ కల్లబొల్లి మాటలు ఆపి వెంటనే ప్రకటన చేయాలని కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ప్రకటన చేయాలని కోరుతూ దశలవారీగా కాం ట్రాక్టు కార్మికులు ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ దీక్షను కాంట్రాక్టు కార్మికసంఘాల జేఏసీ నాయకులు మల్లెల రామనాథం,ఏజే. రమేష్, ఆర్. మధుసూదన్, కాపు కృష్ణ, రెడ్డి, ఎం. శ్రీనివాస్, విశ్వనాథ్‌లు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు.

అనంతరం డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లకి వినతిపత్రం అందజేశారు. ఈ దీక్షలో జేఏసీ రాష్ట్ర నాయకులు బి. మధు, ఎస్‌కే. యాకూబ్ షావళి, యాకయ్య, మేడిపల్లి కరుణాకర్, రాంసింగ్, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, భూక్య రమేష్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, పాల్గొన్నారు.

కేటీపీఎస్ బూడిద తరలింపు గడువు పెంచాలి

జెన్కో యాజమాన్యానికి గిరిజన కాంట్రాక్టర్ వేడుకోలు

పాల్వంచ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కేటీపీఎస్ బూడిద తరలింపు ఆర్డర్‌ను ఎక్స్‌టెండ్ చేయాలని గిరిజన కాంట్రాక్టర్ జెన్కో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గిరిజన కాంట్రాక్టర్ భట్టు కృష్ణ మాట్లాడుతూ కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత గ్రామాలు కరకవాగు, సూరారం, పునుకుల, పుల్లాయిగూడెంలకు చెందిన గిరిజన ఏజెన్సీల వారికే బూడిద తరలించుకోవడానికి అనుమతి ఇవ్వాలని 2023లో హైకోర్టును ఆశ్రయించామని, ఆ క్రమంలోనే పిటిషనర్‌నైన నాకు బూడిద రవాణాకు ఆర్డర్ ఇచ్చారని అన్నారు. ఆ ఆర్డర్‌లో ఎటువంటి కాలపరిమితి లేకపోయినా కేటీపీఎస్ యాజమాన్యం 2024 నవంబర్ నుంచి 2025 మార్చి వరకు మాత్రమే సేల్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మణుగూరు బీటీపీఎస్, నవ భారత్ కర్మాగారాల యాజమాన్యాలు ఉచితంగా బూడిద ఇస్తున్నప్పటికీ, నామమాత్రపు ధరకు బూడిదను ఇవ్వాలని కోర్టు ఆదేశాలు ఉన్నా కేటీపీఎస్ యాజమాన్యం టన్నుకు రూ.52.50 వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తనకు ఇచ్చిన ఆర్డర్‌ను ఎక్స్‌టెండ్ చేయమని ఫిబ్రవరిలో దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. గతంలో ఎక్కువ ధరకు కోడ్ చేసిన నాన్ ట్రైబ్స్, నాన్ లోకల్ కాంట్రాక్టర్లకు మాత్రం 2026 వరకు ఎక్స్‌టెన్షన్ ఆర్డర్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇప్పటికైనా జెన్కో యాజమాన్యం కోర్టు ఆర్డర్ ప్రకారం ఎటువంటి కాలపరిమితి లేకుండా కేటీపీఎస్ కాంప్లెక్స్ నందు బూడిద తరలింపునకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కరకవాగుకు చెందిన వీరన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పశువులు తరలిస్తున్న ఆటోలు పట్టివేత

బూర్గంపాడు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా పశువులను తరలిస్తున్న ట్రాలీ ఆటోలను బూర్గంపాడు పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు లేకుండా పశువులు తరలిస్తున్నారనే సమాచారంతో మండల పరిదిలోని తాళ్లగొమ్మూరులో పోలీసులు తనీఖీలు చేపట్టారు. రెండు ట్రాలీ ఆటోలలో తరలిస్తున్న పశువులను గుర్తించిస్టేషన్‌కు తరలించారు.

చెరువులు నిండుగా ఉంటేనే పల్లెలు బాగుంటాయి

అశ్వారావుపేట/ రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): చెరువులు నిండుగా ఉండి పుష్కలంగా పంటలు పండితేనే అన్నదాతలు, పల్లెలు సుఖసంతోషాలతో ఉంటారని, ఇందిరమ్మ చెరువుల బాట ద్వారా నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో మరమ్మతులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. అశ్వారావుపేట మండలంలో బుధవారం ఇందిరమ్మ బాట ద్వారా అచ్యుతాపురం, మద్దికొండ, మొద్దులమడ, రంగాపురం, నారాయణపురం, అనంతారం, అశ్వారావుపేటలోని వెంకమ్మ చెరువు ద్వారా దాదాపు రూ.25లక్షల వ్యయంతో చేపట్టే వివిధ రకాల మరమ్మతు పనులను ఎమ్మెల్యే జారే ప్రారంభించారు. ఆయా చెరువులను పరిశీలించి వాటి స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడకుండా పూర్తిస్థాయిలో నీరందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందన్నారు.

పర్యాటకప్రాంతాగా అభివృద్ధి చేస్తా

మారుమూల అటవీప్రాంతంలో ఉన్న అందమైన మొద్దులమడ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా చేసేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే జారే తెలిపారు.

ఆపరేషన్ ‘కగార్’ను నిలిపి వేయాలి

ఆదివాసీ సంఘాల జేఏసీ నేతల డిమాండ్



మాట్లాడుతున్న చందా లింగయ్యదొర

మణుగూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కర్రెగుట్ట అడవుల్లో కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని ఆదివాసీ సంఘాల జేఏసీ జాతీయ చైర్మన్ చందాలింగయ్య దొర అన్నారు. బుధవారం మణుగూరు లోని డీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదివాసీ జాతీయ కమిటీ నాయకులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వారం రోజులుగా ఇతర రాష్ట్రాల అండలో దాదాపు 30 వేల సైనికులను దించి కర్రెగుట్ట ను చుట్టుముట్టి కాపలా కాస్తూ ఆదివాసీ గ్రామాలనునిర్బంధించిందన్నారు. ఇలాంటి చర్యలు ఆదివాసి హాక్కులను ఉల్లఘించిన ట్టు అవుతుందన్నారు. మానవ హాక్కులను ఉల్లఘించడం అందులో ఆదివాసీలను ఇలాంటి నిర్భంధాలకు గురిచేయడం బావ్యం కాదన్నారు. కేంద్ర రాష్ట ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ప్రభుత్వాల పై ప్రజా ఉధ్యమాన్ని సలిపేందుకు ఆదివాసీ జేఏసీ పిలుపునిస్తుందన్నారు. చతీష్‌ఘడ్‌లో కగార్ ఆపరేషన్ లో జరిగే మారణ హోమానికి తక్షణమే నిలుపుదల చేయాలని వట్టం నారాయణ దొర అన్నారు. మానవ హక్కుల ఉల్లంఘనపై న్యాయమూర్తులు, హైకోర్టు జడ్జిలు స్పందించాల్సీ అవసరం నెలకొందన్నారు. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని ఆదివాసీ సంఘాల నాయకులు ఎస్ నారాయణ విజ్ఞప్తి చేశారు.

బడిబయట ఉన్న పిల్లల్ని పాఠశాలల్లో చేర్పించాలి

భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం ఐటీడీఏ పరిధిలో బడి ఈడు పిల్లలను, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించే విధంగా గ్రామాల్లో కమ్యూనిటీ పరంగా సమావేశాలు నిర్వహించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. భద్రాచలంలో బుధవారం తన ఛాంబర్‌లో అకడమిక్ కమ్యూనిటీ మొబైలేజేషన్ ఆఫీసర్ పోస్టులో పని చేయడానికి దరఖాస్తులు చేసుకున్న ఆశ్రమ పాఠశాల, జీపీఎస్ పాఠశాల వసతి గృహాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను వారి సమక్షంలో సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పై అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించే దిశగా చేసే వారికి అలాగే అనుభవం నైపుణ్యాలు, విద్యార్థుల విద్యాభివృద్ధి పట్ల ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులను ఏసీఎంవోగా నియమించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఖమ్మం డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, భద్రాచలం ఎంఈవో రమ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పరిధిలో ‘పది’లో మిశ్రమ ఫలితాలు

- చరిత్రలో ఆశ్రమాల్లో ఇదే అత్యధికం
- 22 పాఠశాలల్లో నూటికి నూరు శాతం ఫలితలు
- గురుకులాల్లో 1.73 శాతం తగ్గిన ఫలితాలు
- మూడింటిలో నూరు శాతం ఫలితాలు

భద్రాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో పదో తరగతిలో మిశ్రమ ఫలితాలు సాధించాయి. ఐటీడీఏ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆశ్రమాలు, వసతి గృహాలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 93.05 శాతం ఫలితాలు రావడం విశేషం. మొత్తం 2,173 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 2,022 మంది ఉత్తీర్ణత సాధించగా 151 మంది ఫెయిలయ్యారు. గత ఏడాది 90.60 శాతం ఫలితాలు రాగా ఈసారి 93.05 శాతంకు ఫలితాలు పెరగడం విశేషం. గత ఏడాది మీద 2.45 శాతం ఫలితాలు పెరిగినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో 45 ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, 13 వసతి గృహాలు, ఒక బెస్ట్ అవైలబుల్ పాఠశాల ఉన్నాయి. వీటి నుంచి 2,173 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 2022 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 151 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. మొత్తం గత ఏడాది 90.60 శాతం ఫలితాలు రాగా ఈసారి 93.05 శాతం వచ్చాయి. ఐటీడీఏ పరిధిలో మొత్తం 12 గురుకుల పాఠశాలలుండగా 849 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 825 మంది ఉత్తీర్ణత సాధించారు. 24 మంది ఫెయిలయ్యారు. 2024లో 98.90 శాతం ఫలితాలు రాగా ఈసారి 97.17 శాతం ఫలితాలు రావడం జరిగింది. గత ఏడాది మీద ఈ ఏడాది 1.73 శాతం ఫలితాలు తగ్గాయి.

చరిత్రలో ఆశ్రమాల్లో ఇదే అత్యధికం

భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల చరిత్రలో ఈసారి వచ్చిన పదో తరగతి ఫలితాలే అత్యధికమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. మొత్తం 45 ఆశ్రమ ఉన్నత పాఠశాలలుండగా 22 ఆశ్రమ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు రావడం విశేషం. వసతి గృహాలు 13 ఉండగా మూడు చోట్ల నూరు శాతం ఫలితాలు వచ్చాయి. ఇదిలా ఉండగా గురుకుల పాఠశాలలు 12 ఉండగా మూడు చోట్ల నూరు శాతం ఫలితాలు వచ్చాయి. కాగా ఖమ్మం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ బాలుర పాఠశాలకు చెందిన డి.సంజీవ్ 576 మార్కులు సాధించగా వైరా యుఆర్‌జేసీ బాలికల పాఠశాలకు చెందిన బి.రమ్య 575, ఖమ్మం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ బాలురకు చెందిన ఎన్.విశాల్ 574 మార్కులు సాధించారు. కాగా ఐటీడీఏ పరిధిలోని విద్యా సంస్థల్లో ఫలితాలు మంచిగా రావడం పట్ల ఐటీడీఏ పీవో బి.రాహుల్ అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.